సంపుటి : 12
సంచిక : 1
ఏప్రిల్ : 2012

# రచన
ఇంటింటిపత్రిక

233

పేజీలు : 100
వెల : ₹ 25/-

ముఖచిత్రం : జ్యోతి రజతోత్సవ సంచిక :: చిత్రకారుడు : బాపు (౧౯౮౮)

చిరునామా : 1-9-286/2/P ; "యద్దనపూడివారి ఇల్లు" ; విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర); హైదరాబాద్ - 500 044
ఫోన్ : (ఆ) : 040 - 2707 1500 :: (ఇ) : 040 - 2707 7599
*email : rachanapatrika@hotmail.com, rachanapatrika@gmail.com ; www.rachana.net*

సంపాదకీయం..... 5

ప్రత్యేకరచన : బాపు స్టోరీబోర్డు స్టోరీ
- సీతారాముడు (అను) బి వి యస్ రామారావు 59

## కథలు

'జ్యోతి' బహుమతి కథాపురస్కారం కథ :
గూడు చేరిన పక్షి
- ముదిగొండ శివకౌముదీ దేవి 27

కథాపీఠం కథ :
రాంగ్ కాల్క్యులేషన్
- జంధ్యాల మాలతి 46

బాదల్ సర్కార్‌కి క్షమార్పణలతో....
- కల్లూరి శ్యామల 54

ధశరధుడి వనవాసం
- నందుల వెంకటేశ్వరరావు 77

## అక్కడక్కడక్కడా

కార్టూన్లు

## సీరియల్ రచనలు

శత్రుదేవోభవ - వసుంధర 13

పిల్లకోతి కిచకిచలు
- వై. శేషతల్పశాయి 65

రామకాండం
- కవన శర్మ 85

ఆకాశవాణిలో నా అనుభవాలు
- డి. వెంకట్రామయ్య 91

అమెరి'కాకమ్మ'కబుర్లు
- వంగూరి చిట్టెన్ రాజు 95

## శీర్షికలు

ఉత్తరరచన 6

పజిలింగ్ పజిల్-233
నిర్వహణ : సుధామ 10

సాహితీ వైద్యం - వసుంధర 38

అమృతవర్షిణి
- డా॥ కె.వి.రమణ 84

వచ్చే సంచికలో .....
ప్రత్యేకరచన :: అజరామర చిత్రకారుడు దామెర్ల రామారావు : మేడేపల్లి శేషు

The Views, Opinions expressed and Statements made by the Writers, Authors and Readers need not necessarily be those of the Editor and Management of Rachana Entinti Patrika.
All disputes will come under the exclusive jurisdiction of respective Courts and Forums situated in Hyderabad City only.

**సలహాదార్లు**

కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా



**మార్కెటింగ్**

**పచిపాల మార్కెటింగ్**
3-6-136/6, స్ట్రీట్ నెం. 17
హిమయత్‌నగర్,
హైదరాబాద్-29
ఫోన్ : 040 - 40077558
మొబైల్ : 9848630702

***సంపాదకుడు***
**వై. వి. యస్. ఆర్. యస్. తల్పశాయి**
***అసోసియేట్ ఎడిటర్***
'హంసలేఖ'

***The Only Magazine Administered by Writers***





**అనుకోకుండా...**

'బాపు బొమ్మల కథలు' పుస్తకం ప్రచురించే అవకాశం రాగానే, దాన్లో 'శ్రీనాథ...' చిత్రంలోని పేజీల స్టోరీబోర్డ్‌ని కూడా చేర్చి, చాలా ఏళ్లుగా బాపుగారి స్టోరీబోర్డ్ పుస్తకంగా వస్తే బావుణ్ణని ఉన్న కోరికను సూక్ష్మరూపంలో తీర్చుకోవడం జరిగింది. చివరాఖరికి గత నెలలో బాపురమణ గారల **'శ్రీరామరాజ్యం : స్క్రిప్ట్-స్టోరీబోర్డ్'** పుస్తకాన్ని పూర్తిస్థాయిలో ప్రచురింపగలిగిన మహద్భాగ్యం కలిగింది. దానికి మంచి ఆదరణ కూడా లభిస్తున్నట్లుగా అనుమానంగా ఉంది.

ఈ సంచికలోని బివిఎస్ రామారావుగారి ప్రత్యేకరచన చదివిన మీదట సాధ్యాసాధ్యాల మాటెలావున్నా ఇలాంటి పుస్తకాలు మరికొన్ని తీసుకురాగలిగితే బావుణ్ణనే కోరిక వేళ్లూను కొంటోంది. చూదాం!

**అలాగే అనుకోకుండా...**



1991 జూన్‌లో 'రచన' పత్రిక కోసం బాపు గారు శీర్షికలకు లోగోలు రాసిపెట్టారు. అవి పంపుతూ 'కొత్తరకంగా రాశాను. బావుంటే వాడుకోండి' అని అన్నారు. అలా ఈనాటి 'బాపు ఫాంట్స్'ని తొలిసారిగా ప్రచురించే అవకాశం, అదృష్టం 'రచన'కు లభించింది. ఆ తర్వాత మార్చి 1992లో ఫాంట్స్ డెవలప్ చేయడానికి వీలవుతుందేమో చూడమని అక్షరమాల - నాలుగు పేజీలు - రాసి పంపారు. దానికో ప్రాజెక్టు రిపోర్ట్ కూడా తయారు చేశాను. ఒక వైపు ఉద్యోగం, మరోవైపు కొత్తగా ప్రారంభించిన 'రచన' నిర్వహణ - వీటితో ఆ పని చేయలేనని చేతులెత్తేయడం జరిగింది. అత్యంత ప్రజాదరణ పొంది తెలుగువారి జీవితంలో మమేకమైపోయిన 'బాపు ఫాంట్స్' ప్రపంచం ముందుకు రావడానికి 'రచన' తొలి వేదిక కావడం ఒక గొప్పాతి గొప్పగా అనిపిస్తూంటుంది ఇప్పటికీ!

233

ఈ పత్రిక మీది! మీ అభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!

# ఉత్తర రచన

'రచన' శాయి* గారికి నమస్కారములు.

'రచన'తో నేను అనుబంధాన్ని వదులుకున్నా ('అనుబంధం' వదులుకోవటమంటే - కొన్న 'రచన' సంచిక ఏదీ నాకు పాత పుస్తకాల వాళ్ళకెయ్యటం ఇష్టముండదు. అలా అని దాచుకోవటానికి ఇంట్లో చోటూ లేదు. పది - పదిహేనేళ్ళ క్రితం 'రచన'లు కూడా ఈనాటికీ నా దగ్గర అలాగే ఉన్నాయి), 'రచన' మాత్రం నన్ను ఏదో రూపంలో వెంటబడి ఊరిస్తూనే ఉంది.

గతనెల మా ఊరు 'ఖమ్మం' వెళ్ళినప్పుడు అక్కడ 'బుక్‌ఫెయిర్' జరుగుతోంది. వెళ్తే అక్కడ ఎన్నో అపురూపమైన పుస్తకాలతో పాటు దాసరి సుబ్రహ్మణ్యంగారి మాస్టర్ పీస్ నవలలు 'మృత్యులోయ', 'కపాలదుర్గం', 'అగ్నిమాల' కనిపించాయి. ఏదో పోగొట్టుకున్న పెన్నిధి దొరికినట్టయింది. మే, 2010 'రచన' ప్రత్యేక సంచిక (దాసుగారిపైన) ఒక్కసారి కళ్ళముందు మెదిలింది. (అదిప్పటికీ నా దగ్గర ఉంది). పుస్తకాల వెల చూస్తే మూడంకెల్లో కన్పించి మొహమాట పెట్టింది. అవి తీసుకోకపోయినా, ఇలా వెనకటి పిల్లల పత్రికల సీరియల్స్ మళ్ళీ పుస్తకాలుగా వేశారు అని నలుగురికీ చెప్పాను.

ఢిల్లీ తిరిగి వస్తూనే ఫిబ్రవరి 2 నుంచీ ఒక పది రోజులపాటు వరల్డ్ బుక్ ఫెయిర్ ప్రారంభం కానుంది. అక్కడ తెలుగు పుస్తకాల స్టాల్ ఒక్కటైనా పెట్టకపోతారా, ఈ పుస్తకాలు కనపడకపోతాయా అనుకున్నాను. ఊహించినట్టే, అదృష్టవశాత్తూ ఈసారి ఒకటి కాదు - నాలుగు స్టాల్స్ పెట్టారు మనవాళ్ళు. వాటిల్లో 'మంచిపుస్తకం' స్టాల్ ఒకటి. అక్కడ కన్పించాయి ఈ పుస్తకాలు. ఇంత రేటు పెట్టి ఈ పుస్తకాలు తీసుకోవటం అవసరమా అని మళ్ళీ మనసులోని తెలుగువాడు గింజుకున్నాడు.

ఇంటికొచ్చేశాక ఆలోచిస్తే, పిల్లలు నిత్యం ఇడియట్ బాక్స్ ముందు కూర్చుని అర్థం, పర్థంలేని అనువాదాల యానిమేషన్ సీరియల్స్ చూస్తూండటం కళ్ళ ముందు మెదిలి ఒళ్ళు జలదరించింది. దీనికి విరుగుడు మందు ఈ పుస్తకాల రుచి వాళ్ళకు చూపించటమేనని నిర్ధారణకు వచ్చేశాను.

మళ్ళీ శనివారం (సెలవు రోజు) బుక్ ఫెయిర్‌కి పరుగెత్తుకుని వెళ్ళి మూడు పుస్తకాలూ కొనేశాను. ఇంటికొచ్చిన తర్వాత వాటిల్లోని ముందుమాటలు చదివితే, కళ్ళు తిరిగాయి. ఆ సీరియల్స్ గురించి ఎక్కడెక్కడ వెతికి, తిరిగి, చివరకి సాధించి ప్రచురించారు మీరు. పిల్లల కోసం లేదా పిల్లల సాహిత్యం కోసం ఇంతగా తహతహలాడే పత్రికల వాళ్ళూ, ప్రచురణకర్తలూ కూడా ఉంటారా అని చాలా ఆశ్చర్యపోయాను. మీరు వాటిని సంపాదించటానికి పడిన శ్రమకు నూటయాభై రూపాయలు కాదు - అంతకు పదిరెట్లు ఇచ్చినా తప్పులేదనిపించింది. ఈ రోజు దాసరిగారిపై వేసిన 'రచన' ప్రత్యేక సంచిక మళ్ళీ చదువుతుంటే, అసలు ఆ సంచిక అంత తక్కువ వ్యవధిలో, ఎందరో వ్యక్తుల్ని (చందమామతో అనుబంధమున్న వారిని) సంప్రదించి, అంత అత్యద్భుతంగా తీసుకొచ్చిన మీకు నిజంగా హేట్సాఫ్! త్వరలో మా అబ్బాయితో ఈ మూడు నవలలూ చదివించి (మేం మాత్రం చదవకుండా ఉంటామా), టి.వి.లోని బొమ్మల సీరియల్స్ కంటే ఎన్నో ఏళ్ళ ముందు ఒక తరాన్ని ఉత్కంఠతో ఉర్రూతలూగించిన ఈ పిల్లల పత్రికల సీరియల్స్ ఎంతో గొప్పవి అని నిరూపించదల్చుకున్నాను.

15-16 ఏళ్ళలోపు (బాల్యదశలో) పిల్లలు చదివే పుస్తకాలు/లేదా చూసే చిత్రాలు వాళ్ళ మనోఫలకంపై చెరిగిపోని ముద్రను వేస్తాయని నా నమ్మకం. కాబట్టి ఇటువంటి క్లాసిక్స్ మా అబ్బాయి చదివే అవకాశం కలిగించిన మీకు చాలా చాలా ధన్యవాదాలు. ధనార్జన కోసం గాక, నిజమైన సాహితీ విలువల కోసం తపన పడే తెలుగు పత్రిక ఒక్కటైనా ఉన్నందుకు చాలా చాలా సంతోషంగా ఉంది.

పదేళ్ళ వయసులోనే కొ.కు. నవల 'చదువు'ను, సత్యజిత్‌రాయ్ 'పథేర్ పాంచాలి' (ఆయనవే మరికొన్ని చిత్రాలు కూడా), ఆయనకు స్ఫూర్తినిచ్చిన 'బైస్కిల్ థీవ్స్' చిత్రాలను ఆస్వాదించిన మా అబ్బాయి (వాటిల్లోని ప్రతి సీనూ వాడికిప్పటికీ గుర్తు), శ్రీశ్రీ 'మహాప్రస్థానం' లోని కవితలు విని 'నా చెవుల్లోంచి నెత్తురొస్తోంది' అని కామెంట్ చేసిన వాడూ, ఈ క్లాసిక్స్ తప్పక చదివి ఆనందిస్తాడని నా నమ్మకం. మీ నుంచి దా.సు.గారి ఇతర రచనలు (పిల్లల నవలలు) కూడా పుస్తక రూపంలో వస్తాయని ఆశిస్తాను. ఎప్పటికీ మీ అభిమాని

- శేషు (న్యూ ఢిల్లీ)

*( *తెలుగునాట 'సాయి' అన్న పేరు వినీ వినీ మొహం మొత్తి 'శాయి' అన్న పేరు ఎందుకో ఆహ్లాదంగా అన్పిస్తుంది. 'శేషతల్ప శాయి' అనగానే ఇంకా తృప్తిగా ఉంటుంది)*

బాపు కుంచె నుంచి జాలువారిన ముఖచిత్రం (ఫిబ్రవరి, 2012 సంచిక) జీవత్వం ఉట్టిపడేలా పేజీ అంతా పరుచుకుని ముగ్ధమనోహరంగా తయారై మమ్మల్ని మంత్రముగ్ధుల్ని చేసింది.

మీరన్నట్లుగా మనిషి ఉనికి జీవితకాలమే అయినప్పటికీ వారి ప్రాముఖ్యత, ప్రతిభ అజరామరమై కీర్తిశేషుల్ని చేస్తుంది. ప్రతిభాశాలులందరూ కీర్తిశేషులే! దశాబ్దాలుగా, శతాబ్దాలుగా కాలం కరిగిపోతున్నా ఇంకా ఇంకా తల్చుకుంటూనే ఉన్న మహానుభావులెంతమందో! అర్ధంచేసుకుని అభినందించే మనసు ఉండాలేగానీ సుస్థిరంగా మన హృదయంలో చొచ్చుకుపోయి స్థిరపడిన వారెంతమంది లేరు? ఒక్కొక్క ఫీల్డులో ఒక్కొక్కరు అద్భుతాలు సృష్టించారు. వారంతా సజీవులే!

అందానికీ, అద్భుతానికీ ప్రత్యక్ష సాక్షిగా నిల్చిన తాజ్‌మహల్ నిర్మాత షాజహాన్‌ని మరువగలమా?

సాహితీలోకం ఉన్నంత కాలం గురజాడ, శ్రీశ్రీ, తిలక్‌ల కవిత్వాలు నిరంతరజ్యోతుల్లా వెలుగుతూనే ఉంటాయి. సజీవ చిత్రాలు గీసిన రవివర్మ, కళాఖండాలు సృష్టించిన అపురూప దర్శకులు బాపు, విశ్వనాథ్....

ఇలా అనేకానేకమంది రచయితలు,దర్శకులు, చిత్రకారులు స్మృతిపథంలో కదలాడుతూ నిరంతరం మన మనసుకి ఒక అనిర్వచనీయమైన అనుభూతిని కలుగజేస్తుంటారు.

శ్రీరమణగారి ప్రత్యేక రచన ఈ నెల ప్రత్యేకత!

పిల్లకోతి కిచకిచలు, అమెరికాకమ్మ కథలు, అకాశవాణి అనుభవాలు 'రచన'లో ప్రత్యేక ఆకర్షణలు!

- *వై. ఉషాకిరణ్ (కాకినాడ)*

ఆనందాన్ని ఆపుకోలేక
రాసిన పెద్ద ఉత్తరం —

రచన శాయి గారూ! జోహార్!

బాపురమణల 'శ్రీరామ రాజ్యానికి' మీరు చేసిన పట్టాభిషేకం నిజమైన మహోత్సవం —

శ్రీయుతులు బాపురమణ గార్ల అత్యద్భుత కళావిన్యాసాలకి ఎందరో సినీ దిగ్గంతుల ప్రశంసల దొంతరలు ఉన్నాయి. మన సినీలోకాన ప్రతీ దర్శకుడికీ బాపు రమణల దారి – ప్రయాణం – ఒక ఆశ్చర్యమే – అద్భుతమే – అసాధ్యం అనితరం అనిపించేటంత అద్వితీయాభిప్రాయమే —

కొంతమంది బాహాటంగా ప్రశంసిస్తే మరికొందరు పరోక్షంగా ప్రస్తుతిస్తారు —

వారి పద్ధతి అనుసరించాలని అప్రయత్నంగా భావిస్తారు —

నాకు స్టోరీ బోర్డు బొమ్మలు వేసి పెడతారా అని... నన్ను నా ఫ్రెండ్స్‌ని కూడా చాలామంది అడిగేవారు – 'స్టోరీ బోర్డుకే మరొకరు బొమ్మలు వేయడం ఏంటో నాకు అర్థంకాక ... అయ్యా మీ దృక్పథం, మీ కోణం, మీ షాట్ డివిజన్, మీ కంపోజింగ్ – మీ నడవడి స్టోరీ బోర్డులో ఉండాలి గాని నేను బొమ్మలేస్తే మీ దర్శకత్వం మీ స్క్రీన్ ప్లే ఎలా పండుతాయండీ.. అని నచ్చ చెప్పాల్సి వచ్చేది — ఇప్పుడీ పుస్తకం వల్ల... స్టోరీ బోర్డనగా దర్శకుడు కాగితం మీద వేసుకున్న సంపూర్ణ చిత్రం అని స్పష్టమౌతుంది — షూటింగ్‌కి ముందే ఆయన సినిమా చూసేసుకున్నారు.. అనేది అవగతమవుతుంది —

అక్కడక్కడ 'స్పాట్ ఇంప్రవైజ్' చేసుకునే.. నిత్య అభిప్రాయ చలన సామర్థ్యవంతులకి స్టోరీ బోర్డు అనుకూలం కాదు కదా... ప్రతిబంధకం కూడా అనిపిస్తుంది —

నాలుగు గోడల మధ్య గీతలా అక్షరాలు చూపించిన సినిమాని తూ.చ. తప్పకుండా తెర మీద చూపించడానికి చేసుకున్న ప్రమాణపత్రం స్టోరీ బోర్డు.. అని మనకి అర్థమవుతుంది —

అలాగే బాపుగారి దగ్గర అసిస్టెంట్‌గా చేరాలని
చాలామంది దారి వెతుకుతూ... నన్ను కూడా
బతిమలాడేవారు- 'నాకూ ఆ సరదా ఉంది అనీ
ఆయన దగ్గర నేర్చుకోవడం కన్నా ఆయన సినిమాలు
చూసి నేర్చుకోవడం మంచిదని నేను ఆ సరదాని
నిగ్రహించుకున్నానని!' చెప్పేవాణ్ని- బాపురమణగార్లు
కథ - నడక అన్నీ చర్చించుకున్నాక... రమణగారు
డైలాగ్-యాక్షనూ రాసిచ్చేశాక - బాపుగారు షాట్‌డివిజన్
డ్రాయింగ్స్ వేసుకుని లొకేషన్‌కొచ్చి యాజిటీజ్
సెల్యులాయిడ్ మీద ఎక్కిస్తారు- ఆ మధ్యలో బాపుగారు
ఆయా నటుల డిక్షన్- అందులో పాజ్‌లూ.... ఎక్స్‌ప్రెషన్
టైమింగ్స్- మ్యూజిక్ రియాక్షన్స్ అన్నీ కూడా మెదడులో
రికార్డింగ్ చేసుకునే సెట్‌కొస్తారు గనక... ఒక్కోసారి
పెర్‌ఫెక్షన్ కోసం షూటింగ్‌లోనూ డబ్బింగ్‌లోనూ
'రిటేకులు' ఎక్కువగానే ఉంటాయి.

ప్రసిద్ధులైన నటులు సైతం బాపుగారి స్టోరీబోర్డు
చూస్తే... 'ఆ ప్రకారం చేస్తే చాలు ...గొప్పగా చేసినట్లే'
అంటారు- అదీ మాయే - అది మరీ కష్టమే.

బాపుగారు 'అంత' స్ట్రిక్ట్‌గా ఉంటారు- అని
తెలుసుకోవడానికి ఈ స్టోరీబోర్డు ఉపయోగపడుతుంది.
నిశ్చితాభిప్రాయంతో ఉంటారనడానికి ఈ స్టోరీబోర్డు
ఉపయోగపడుతుంది - క్షణక్షణం మార్పు చేసుకోరు-
తనకేం కావాలో స్పష్టమైన అభిప్రాయంలో ఉంటారనడానికి
సాక్ష్యం- అనేక సమయాల్లో...(షూటింగ్స్ - ఎడిటింగ్
డబ్బింగ్) బాపుగార్ని దగ్గరుండి చూసే అదృష్టంతో పాటు

స్టోరీ బోర్డు రాసుకుంటున్నప్పుడు బొమ్మలు వేసు
కుంటున్నప్పుడు అబ్జర్వ్ చేసే అవకాశం... నాకు కలిగింది.
షాట్ కంపోజింగ్ లో ఏంగిల్స్ ఎంచుకోడంలో ఆలోచనకి
ఖచ్చితమైన రూపం ఏర్పడి పోవడం ఆయన కళాదృష్టికి
ఫిలిమ్ టెక్నాలజీ మీద కమేండింగ్ కి తార్కాణం.

ఇలా బొమ్మలు రాకపోయినా గానీ నిశ్చయమైన నిర్దుష్టమైన
నికచ్చి ప్లాన్ తో ఉంటోంటే... సినిమా ఖర్చు తగ్గడంతో బాటు
దర్శకుడి సిన్సియారిటీ కూడా తెలుస్తుంది. సలహాల రొద లేకుండా పని జరుగు
తుంది.

ఇంక ఈ పుస్తకం లో ఉన్న మరో గొప్ప ప్రత్యేకత....
రమణ గారి స్క్రిప్టుని యథాతథంగా వెయ్యడం.
బాపు గారు ఎప్పుడూ అంటూంటారు! 'రమణ గారి
స్క్రీన్ ప్లే రచన... నాకు షాట్ డివిజన్ చేసినట్లే
అనిపిస్తుంది' అని — నేను అనుకునే వాణ్ని...
ఆ మాట రమణ గారి మీద భక్తితో అలా అంటూ
గానీ.... అదంతా... ఉత్తిదని — కానీ బాపు గారు
మాట వరసకన్న మాట కాదని క్లియర్ గా
తెల్సింది — అద్భుతం — అందుకే
వాళ్ళిద్దరూ... ఇద్దరో — ఇద్దరూ
నిజంగా.. ఒకటేరో!!

శాయిగారూ...
ముఖ్యంగా మీకు...
ఇంత గొప్పగా ఈ పుస్తకం
అందించి... మీరు భావి
తరానికి మహోపకారమే
చేశారు - మనస్ఫూర్తిగా
అభినందనలు




ఇంకో కొన్నేళ్ళలో... ఈ పుస్తకం కాపీ ఉన్నవాడు
హీరో అవుతాడు — జెరాక్స్ కాపీ కైనా.... ఎగబడతారు.
సత్యం! తథ్యం —

3.3.12 (హైదరాబాదు)




# శత్రుదేవోభవ

వసుంధర

## ఉపోద్ఘాతం

నేనెవరినో నాకే తెలియదు. పురాణాల్లో నారదుడిలా లోక సంచారం చేస్తున్నాను.

ఒకచోట చిద్విలాసాలు. ఒకచోట హాహాకారాలు.

ఒకచోట ఆకలి తీరక అస్థిపంజరాల్లా మారుతున్న మనుషులు. ఒకచోట ఆశలు తీరక అస్థిపంజరాల్లా మారాలనుకుంటున్న మగువలు.

ఒకచోట వైజ్ఞానిక ప్రగతితో స్వర్గధామం. ఒకచోట అదే ప్రగతితో మారణహోమం.

ఒకచోట హృదయస్ఫూర్తితో ప్రేమనాదం. ఒకచోట ఉద్యమస్ఫూర్తితో ఉగ్రవాదం.

ఒకచోట మతం పేరిట సంఘటితం. ఒకచోట మతవిభేదం పేరిట విస్ఫోటం.

ఒకచోట భాషాభిమానం. ఒకచోట భాషలో యాసావిభేదం.

ఒకచోట ప్రణయం. ఒకచోట ప్రళయం. ఒకచోట వినోదం. ఒకచోట విషాదం.

ఒకచోట మంచి. ఒకచోట చెడు. ఒకచోట మంచే చెడు. ఒకచోట చెడే మంచి.

ఒకదానితో ఒకటి సంబంధంలేని ఎన్నో విశేషాలు చూస్తున్నాను.

ఎటు చూసినా 'మాయామేయ జగంబె నిత్యమని సంభావించి మోహంబునన్' అల్లాడే వారే! 'తాతల్ తల్లియు తండ్రియున్ మరియు పెద్దల్బావగా' చూసినవారే! 'మామక పాతకవ్రజము మాన్పనగణ్యము' అని తెలిసినవారే!

కొడుకు ముఖంలో 'జలధి పర్వత వన భూగోళ శిఖి తరణి శశి దిక్పాలాది కరండమైన బ్రహ్మాండాన్ని' చూసి, 'కలయో వైష్ణవ మాయయో... యశోదాదేవి కానో' అని మహాశ్చర్యం పొందిన మరుక్షణాన 'జడను వడి మోహమున సర్వాత్ముడనుచు పలుకక అతనిం కొడుకని తొడపై నిడుకొని కడు వేడుకతోడ మమత గావించిన' యశోదలా వైష్ణవమాయకు లోనవుతున్న వారే!

మరి వీరందర్నీ నిర్వికారంగా, నిర్లిప్తంగా దర్శిస్తూ నిత్యసంచారినైన నేనెవరు?

నాకు రూపమున్నట్లు లేదు కాబట్టి మనిషిని కాను. నిర్వికారినైనా భూతభవిష్యద్వర్తమానాలు స్ఫురించకున్నాయి కాబట్టి దేవుణ్ణో, దేవతనో కాను. నారాయణ జపం చేయడం లేదు కాబట్టి నారదుణ్ణి కాను.

నేనెవరిని? నా నిత్యసంచారవ్రతానికి నిర్దేశిత లక్ష్యమేమిటి?

ఈ ప్రశ్న తప్ప నన్నేదీ కలవరపర్చకపోవడంతో, "నేనెవరిని?" అంటూ ఎలుగెత్తి అరిచాను.

సరిగ్గా అప్పుడే ఏదో పాశం నన్ను బంధించి ఎటో లాగడం మొదలెట్టింది.

**శ్రీ నండూరి వేంకటరత్నంగారి స్మారక పురస్కారం (రు.25,000/-) పొందిన నవల**

"ఎవరు? ఎవరది? నన్నెందుకు బంధించారు?" అరిచాను.

"నేను నిన్ను బంధించలేదు. నీ సంచారానికి లక్ష్యాన్ని నిర్దేశిస్తున్నాను" అందో అపరిచితస్వరం.

"ఎవర్నువ్వు? నాకు నువ్వెందుకు లక్ష్యాన్ని నిర్దేశిస్తున్నావు?" ఈసారి కాస్త నెమ్మదిగా అడిగాను.

"నేనొక రచయితని. నువ్వు స్ఫూర్తివి. కవులో, రచయితలో, కళాకారులో నిర్దేశించేదాకా నిన్నే దృశ్యమూ కదిలించలేదు. నీలో స్పందన కలిగేదాకా రచయిత కలం గళం విప్పదు. నీదీ రచయితదీ అవినాభావ సంబంధం" అన్నదా గొంతు.

"ఐతే నువ్వొక్కడివేనా నన్ను నిర్దేశించేది?"

"నేనొక్కణ్ణే కాదు. నాలాంటి ఎందరో నీకోసం ప్రయత్నిస్తూంటారు. ఎవరికి నువ్వు లభిస్తావో వారి ఆశయాలకి అనుగుణంగా నీలో స్పందన ఉంటుంది. నీ స్పందనకి అనుగుణంగా వారి ఆశయాలు మారుతూంటాయి. వారం రోజులుగా నీకోసం ప్రయత్నిస్తున్నాను. ఈరోజు నువ్వు నాకు దొరికావు..."

కొంత అర్థమైంది నాకు. నన్ను నిర్దేశించేది పెద్దనామాత్యుడైతే నాలో స్పందనకి 'రమణీప్రియదూతిక తెచ్చి ఇచ్చు కప్పుర విడెం' కావాలి. శ్రీశ్రీ ఐతే 'ఎముకలు కుళ్ళిన వయస్సు మళ్ళిన సోమరులు' చావాలి.

కానీ అసలిదంతా ఏమిటి? నా ఉనికికి కారణమేమిటి?

రచయిత గొంతు వినిపిస్తోంది -

*'రవి కాంచనివి కవి కాంచగలడు - చూపేది స్ఫూర్తి!*
*అక్షరమొక ఆయుధం - ధైర్యమిచ్చేది స్ఫూర్తి!*
*అనురాగం అంబరం - అంచులు చూపేది స్ఫూర్తి!.*
*కలం గళం తెరవాలన్నా బలం గరళం విరవాలన్నా -*
*మతం జనం మనం మనం అనుకోవాలన్నా -*
*ఉండి తీరాలి స్ఫూర్తి స్ఫూర్తి స్ఫూర్తి!*
*ఆ స్ఫూర్తివి నువ్వు!'*

నాకిప్పుడంతా అర్థమౌతోంది.

మనోవేగంతో అవలీలగా విశ్వాన్ని చుట్టి రాగలను. మనోభావాల్ని అవలీలగా అవగతం చేసుకోగలను. కానీ ఏ కవిలో మెరిసిన అద్భుతాన్నో- నా గమ్యం నాకు అగమ్యం, నా అవగాహన నాకు అస్పష్టం, నా గమనానికి నేను అనిర్దేష్టను.

"ఐతే నేను నీకు కనపడుతున్నానా?" కుతూహలంగా అడిగాను. నాకు నేను కనపడక నా రూపమెలాగుంటుందో తెలియడంలేదు. అతడికి కనపడితే నా రూపం గురించి అడుగుతాను. అతడు చిత్రకారుడు కూడా ఐతే నా రూపాన్ని చిత్రీకరించమంటాను.

"నువ్వు కనపడవు. వినపడవు. నువ్వొక అనుభూతివి. ఇప్పటి మన సంభాషణ కూడా ఒక అనుభూతి"

"ఐతే నువ్వూ అనుభూతివేనా, లేక నీకు రూపముందా?"

"నాకు రూపముంది. కానీ నేను నీకు అనుభూతిగా ఉన్నంత కాలమే- మన జంట రాణిస్తుంది"

"నీకు చాలా తెలుసనిపిస్తోంది. అలాంటప్పుడు నీకు నా అవసరమేమిటి?"

"నాకు తెలిసింది తెలుసని తెలియజేసేది నువ్వు. తెలియంది తెలియదని గ్రహింపజేసేది నువ్వు. తెలిసింది తెలియదనీ, తెలియంది తెలుసనీ చెప్పేది కూడా నువ్వే! నేను లేక నువ్వు లేవన్నది నిజం. కానీ నువ్వు లేని నేను ఉన్నా లేనట్లే! నా ఉనికికి అర్థాన్నిచ్చేది నువ్వు"

"అంతా గజిబిజిగా ఉంది" అన్నాను.

"అల్లాఉద్దీన్ అద్భుతదీపం కథ తెలుసుగా. ఆ దీపంలో ఉన్న భూతం అల్లాఉద్దీన్‌కి బానిస. కానీ ఆ భూతం చేసే పనులు అల్లాఉద్దీన్‌కి సాధ్యం కావు"

"అదొక కల్పిత కథ"

"అది ఒక రచయిత నీ సాయంతో అల్లిన కథ. ఆ కథ కల్పితమైనా వాస్తవ దూరం కాదు. నేటి కంప్యూటర్లు నాటి అద్భుత దీపాలు కావా? అప్పుడు ఒక్క అల్లాఉద్దీన్‌కే - ఇప్పుడు అందరికీ అద్భుతదీపాలు"

అర్థమౌతోంది నాకు. మనిషి సమస్యలకి మనిషి కంటే వేగంగా పరిష్కారం కనుక్కోగల శక్తి కంప్యూటర్లకి ఉంది. అలాగే నాకూను.

"ఆజ్ఞాపించు ఆకా! నేనిప్పుడేం చేయాలి?" నవ్వుతూ అడిగాను.

"మంచిది. అన్నీ అర్థం చేసుకున్నావ్. అర్థంకాక నన్ను కలవరపెడుతున్న సంఘటనలకి భాష్యం వెదికే ప్రయాణానికి అన్ని అర్హతలూ ఉన్నట్లే నీకు!"

"ఏమిటా సంఘటనలు ఆకా?"

"అవినీతి, అవకాశవాదం, స్వార్థం, మోసం, దౌర్జన్యం పెచ్చు మీరిపోతున్నాయి ప్రపంచంలో. కలలు కనే వరాలిస్తున్న విజ్ఞానంతో ఎంత ముందుకి వెడుతున్నామో, వలలో పడేసే శాపాలతో సాంఘికంగా అంత వెనక్కి పోతున్నాం. ఈ ప్రపంచమేమైపోతుందోనని నా కలవరం"

"అందుకు నేనేం చేయగలను ఆకా!"

"పంచేంద్రియాలని ఇంద్రియాలుగా ఉపయోగించడమే నా కలవరానికి కారణమని నాకు స్ఫురిస్తోంది. వాటికి జ్ఞానాన్ని కలిపి జ్ఞానేంద్రియాలుగా మార్చుకుంటే నా అవగాహన పెరుగుతుందనిపిస్తోంది. నా ఈ ప్రయత్నానికి నువ్వు సహకరించాలి"

"తప్పక సహకరిస్తాను ఆకా! ఆన ఇవ్వు"

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

# శ్రీ నండూరి వేంకటరత్నం స్మారక నవలా పురస్కారం



పూజ్యులు శ్రీ నండూరి వేంకటరత్నంగారు

సుసంపన్నకుటుంబంలో జన్మించి, సర్వతోముఖాభివృద్ధినీ, తద్వారా సర్వసుఖాలనూ అందించ ఆశచూపే పట్టణజీవితాన్ని తృణప్రాయంగా వదులుకుని, గ్రామాభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యమని మనస్ఫూర్తిగా నమ్మి, ఆ ఆశయసాధనకై తన యావదాస్తినీ, ఆరోగ్యాన్నీ – ఒక్క మాటలో, తన జీవితాన్నే ధారపోసిన మహామనీషి!

మూడు పదుల వయస్సనేది ఒక వ్యక్తి జీవితంలో చాలా ప్రధానమైన దశ. అప్పటిదాకా పాఠ్యపుస్తకాల్లో నేర్చుకున్న విద్యని లోకానికి అన్వయించి, ఏదో సాధించేయాలనే తపన, ముఖ్యంగా మొట్టమొదటి ఉద్యోగం సంపాదించిన మొదట్లో, అందరికీ అనుభవైకవైద్యమే! సరిగ్గా అటువంటి సమయంలోనే, రాష్ట్రీయ స్వయం సేవకుల జాతీయ భావజాలంతో ప్రభావితమై, హైదరాబాదు వంటి నగరాల్లో మంచి జీతానికి అధ్యాపకునిగా ఉద్యోగం చేయడంకన్నా, కనీస విద్యకు ఆమడ దూరంలో ఉన్న పల్లెటూళ్ళలో పిల్లలకు సరైన విద్యావకాశాలను అందించడమే తన విధిగా భావించారు. ఆ విధంగా గ్రామాభివృద్ధిని తద్వారా దేశాభివృద్ధిని సాధించాలని కలలు కన్నారు.

అప్పటికే తన విద్యార్థి జీవితంలో పలు నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవడంవల్ల, ఈ మహత్తర ఆశయ సాధనకై మరికొంతమంది సహాధ్యాయులని ప్రభావితం చేయడం పెద్ద కష్టం కాలేదు. అలా తన బృందంతో, కోనసీమలో తన స్వగ్రామమైన పుల్లేటికుర్రులో గ్రామీణ విద్యా ప్రస్థానాన్ని మొదలు పెట్టారు. ఆ విధంగా 1973వ సంవత్సరం పుల్లేటికుర్రు చరిత్రలో నిలిచిపోయింది.

తరువాతి నాలుగు దశాబ్దాలు వారి నిర్విరామ కృషికి సాక్షీభూతంగా నిలచిపోయాయి. ఎన్ని కష్టా లెన్ని నష్టాలెన్ని అవాంతరాలెదురైనా, అన్నింటినీ మొక్కవోని ధైర్యంతో ఎదుర్కొని, కొన్ని వేలమంది చదువు 'కొన'లేని విద్యార్థులకు తన కళాశాలను ఒక అమూల్యమైన వరంగా అందించారు. ఈనాటికి కూడా ఈ కళాశాలలో రెండు సంవత్సరాల చదువు 'ఖరీదు', ఒక వారాంతపు పిజ్జా ఖర్చు కన్నా తక్కువంటే ఆశ్చర్యంగానే ఉండొచ్చు.

వారు మాంఛి భోజనప్రియులు అనడం కన్నా 'ఆవకాయ' ప్రియులు అనడం సబబేమో! ఇంగ్లాండ్, స్కాట్లాండ్ వంటి దేశాలలో పర్యటించినంతకాలం ఆవకాయ, గోంగూర వగైరాలు తనతో ఉండవలసినదే! నిమ్మకాయ కారాన్ని లండన్లోని మా ఇంగ్లీషు తోటమాలికి రుచి చూపించి, అడిగిన వెంటనే అతనికి దాని రెసిపిని విశదీకరించి, మురిసిపోయిన వ్యక్తి.

బంధుప్రీతికి పెట్టింది పేరు. మొహమాటానికి మాత్రం దూరపు చుట్టం. ఆయన ముక్కుసూటితనానికి ఎన్ని గోడలు పగిలాయో లెక్క తేలనేలేదు – అయినా ఆయనికి లెక్కేలేదు. యావదాస్తిని తన ఆశయసాధనకు ధారపోసి, అంతకు పదిరెట్లు సంపాదించుకునే విలువలను నేర్పి, తన పిల్లలకి ఒక నిలువెత్తు పాఠ్యపుస్తకంగా నిలిచిపోయారు, పూజ్యులు శ్రీ నండూరి వేంకటరత్నంగారు.

వారు మా నాన్నగారు కావటం నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తూ, వారి ఆశయసాధన కోసం పునరంకితమవుతూ, వారి జ్ఞాపకార్థంగా ఈ చిన్ని ప్రయత్నం.

పురస్కారప్రదాత : నండూరి బాపిరాజు

ప్రత్యేక రచన



# బాపు
# స్టోరీ బోర్డు స్టోరీ

**1940** దశకం ఆరంభం నుంచీ బాపు బొమ్మలు వేస్తూ ఉన్నాడు. కాలేజీలో చదివే రోజుల్లో బంగారం సింగారం, లంకె బిందెలు, అనాకారి బాతుపిల్ల, బాగ్దాద్ గజదొంగ, రాజూ – రైతూ, కోతి – మొసలి, గలివర్ యాత్రలు, రాచ్చసుడూ పద మూడో ఎక్కం ఖద!, బంగారు కిటికీ, బకాయిసుర వ్యథ లాంటివి కొన్ని వందలు – బొమ్మల కథలు – తయారుచేశాడు. ప్రత్యేక సంచికల కోసం పత్రికల వారు వాటిని కోరి బాపు చేత వేయించుకునేవారు. అలా బొమ్మల కథ ఒరవడి తెలుగులో బాపుతోనే మొదలయింది.

అలా అతను వేసిన బొమ్మల కథలను సేకరించి వాహినీ బుక్ ట్రస్టు వారి తరపున 'రచన' శాయిగారు 'బాపు బొమ్మల కథలు' పేరిట పుస్తకంగా (2007) ప్రచురించారు కూడా!

అతను సినిమాలకు స్టోరీబోర్డు తయారుచేయాలని ఎప్పుడూ అనుకోలేదు. సాక్షి, బంగారు పిచుక, బుద్ధిమంతుడు సినిమాల కోసం ఈ బొమ్మల జోలికి పోలేదు.

'సంపూర్ణ రామాయణం' తీసేటప్పుడు ఆ చిత్రం కోసం అతను ఎన్నో రకరకాల ట్రిక్‌షాట్లు ఊహించుకున్నాడు. ట్రిక్ ఫోటోగ్రఫీలో అనుభవంగల రవికాంత్ నగాయిచ్‌గారికి ఈ చిత్రీకరణ బాధ్యత అప్పగించాడు.

'సంపూర్ణ రామాయణం' చిత్రంలో చిన్నవీ, పెద్దవి కలిసి నలభై పైబడి ట్రిక్‌షాట్లు ఉన్నాయి. ఉదాహరణకి వానర జననము, అస్త్రోపదేశము, తాటకి వధ, యాగ రక్షణ, శివధనుర్ భంగము, సీతాపహరణము, జటాయు వధ, హనుమ సముద్ర లంఘనము, లంకిని భంగపాటు, పంచముఖ అంజనేయులు, ఆకాశవన ధ్వంసము, హనుమ రాయబారము, లంకాదహనము, సేతు బంధనము, అంగద రాయబారము, కుంభకర్ణుని నిద్ర లేపుట, కుంభకర్ణుని వధ, రావణ సంతాపము, ఇంద్రజిత్ మాయా యుద్ధము, హనుమ సంజీవిని తెచ్చుట, ఇంద్రజిత్ వధ, రావణ సంహారము, పుష్పక విమానము లాంటివి ఎన్నో కెమేరామేన్ ఊహకి అందనవి ఉన్నాయి.

వాటికోసం 'షాట్ బై షాట్' బాపు ప్రపథమంగా స్టోరీబోర్డు (మొదటిసారి) సినిమా కోసం తయారుచేశాడు. వీటన్నిటినీ రంగుల్లో వేశాడు. అతను వేసిన స్టోరీబోర్డు రవికాంత్‌గారికి గొప్పగా ఉపయోగపడింది. బాపూ అనుకున్న మేరకు 'సంపూర్ణ రామాయణం'లో ట్రిక్‌షాట్లు అన్నీ చక్కగా అమిరాయి. అవి చిత్ర విజయానికి గొప్పగా ఉపయోగపడ్డాయి. రవికాంత్‌గారికి ఇలాంటి స్టోరీబోర్డు అంత స్పష్టతతో అంతకు మునుపు ఏ డైరెక్టరూ అందించలేదు. అన్ని వందల బొమ్మలు రంగుల్లో వేసి ఇవ్వడం ఆయన్ని ఆశ్చర్యపరిచింది. ఈ స్టోరీబోర్డులను ఇండస్ట్రీలో అందరికీ చూపించారు రవికాంత్‌గారు. ఎం.జి.ఆర్., శివాజీ గణేషన్ లాంటి వారు కూడా ఆ బొమ్మల్ని తెప్పించుకుని చూసి ఎంతో ఆనందించారు – అభినందించారు!

ఆ తరువాత 'అందాల రాముడు' చిత్రంలో నాగేశ్వరరావు గారు భద్రాచల మహిమ గురించి ఒక హరికథ చెప్పడం జరిగింది. ఆ హరికథ భద్రుడి కథ. సుమారు ఆరు నిమిషాలు పైబడి సాగే ఆ హరికథ కోసం కొన్ని చరణాలకి విజువల్సు షూట్ చేద్దాం అనుకున్నారు. అందుకోసం సెట్లు వేసి నటులను కూడా ఎన్నుకోవడం జరిగింది. కాని బాపుకి ఆ సెట్లు కాని, నటులు కాని నచ్చలేదు. దాంతో ఆ ఊహనే కేంసిల్ చేసి చిత్రీకరణకు కావలసిన అన్ని ఫ్రేములకు రంగుల్లో బొమ్మలు తయారుచేశాడు. వాటినే షూట్ చెయ్యాలి కనుక చాలా పెద్ద సైజులో వేశాడు ఆ బొమ్మలన్నీ.

*కదలెను శ్రీమహావిష్ణువు*
*కదలెను భక్త సహిష్ణువు*
*సుదతి శ్రీదేవికి సుంతయినా తెలుపక*
*శుభ శంఖ చక్రాల కరముల దాల్చక*
*సుదూరమౌ భూలోకమునకు*
*సుపర్ణుని భుజమైన ఎక్కకా*
*వడి వడి కదలెను శ్రీ మహావిష్ణువు*

(మిగతా భాగం పత్రికలో చదవండి)

సీతారాముడు (అను) బి.వి.ఎస్. రామారావు

# జ్యోతి పిల్లకోతి కిచకిచలు

**'జ్యోతి'** రజతోత్సవ సంచిక ఆవిష్కరణకు రెండొందల పైచిలుకు రచయితలు హాజరయ్యేరు. అంతమందివీ సంతకాలు సేకరించేను. ముఖ్యంగా ముఖ్యులైన వారివి సంచిక మొదటి పేజీలో ప్రత్యేంగా తీసుకోవడం జరిగింది. ఆ తర్వాత మిగిలిన సంపాదక మండలి సభ్యులను కలిసినప్పుడు వారి సంతకాలనూ అదే పేజీలో తీసుకున్నాను. ఆ విధంగా 'జ్యోతి' తొలినాటి సంపాదక మండలి సభ్యుల ఆటోగ్రాఫ్‌లన్నీ ఒకచోట చూసుకోవడం ఒక మంచి అనుభూతి!

ఆ రజతోత్సవ సంచికను చూస్తే 'జ్యోతి' జీవితకాలంలోని స్వర్ణయుగం ఆవిష్కృతమౌతుంది.

ఆ సంచికను పురాణం సుబ్రహ్మణ్యశర్మగారు 'ఆంధ్రజ్యోతి' వారపత్రికలో సమీక్షించేరు. ఆ తర్వాతెప్పుడో కలుసుకున్నప్పుడు *'ఒక ప్రత్యేక సంచికను ఇలా కూడా తయారు చేయొచ్చనిపించేలా రూపొందించారు'* అంటూ అభినందించేరు కూడా!

ఒక పత్రిక గురించి మరో పత్రిక సమీక్షించడం అదే తొలి సారేమో!

ఇక్కడ అప్రస్తుత ప్రసంగమే అయినా – 'రచన' ప్రారంభ సంచికను ఐచ్ఛికంగా రెండు వారాల పాటు చేకూరి రామారావు గారు 'ఆదివారం–ఆంధ్రజ్యోతి'లో సమీక్షించేరు. *ఆంధ్రభూమి దినపత్రికలో 'రచన' తొలి సంచిక కోసం ఎదురు చూపులను తనదైన శైలిలో కథీకరించేరు భరాగో.*

'రచన' జన్మదిన ప్రత్యేక సంచిక(1999 – 516 పేజీలు : 2000 – 716 పేజీలు)లను 'ది హిందు', 'ఇండియా టుడే' లాంటి తెలుగు పత్రికలు సమీక్షించేయి. ఒక రచనాభిమాని కన్నడ వార పత్రిక 'హాయ్ బెంగుళూర్'లో 2000 జన్మదిన ప్రత్యేక సంచిక మీద పరిచయ సమీక్ష ప్రచురితమైందంటూ దాన్ని పంపేరు.

ఎక్కడెక్కడో వున్న వీటన్నింటినీ సేకరిస్తూన్న సందర్భంలో ప్రారంభ సంచికను మరోసారి చూడ్డం జరిగింది. ఉత్తర రచన ఆరు పేజీలుండడంతో 'అబ్బా పత్రిక మొదలెట్టక ముందే ఇన్ని ఉత్తరాలా' అనుకుని ఎన్నున్నాయోనని లెక్కిస్తే సరిగ్గా 100 వున్నాయి! ఆ ఉత్తరాలను అవి అందిన క్రమంలోనే ప్రచురించడం జరిగింది అప్పుడు. అందులో మొదటి రెండుత్తరాలనూ, వందో ఉత్తరాన్నీ చూడండి – ఒకటీ, ఒకటి తక్కువ నూటొకటీ రాసింది సామాన్య పాఠకులు కాగా రెండో ఉత్తరం రాసింది 'జ్యోతి' సంపాదక మండలి సభ్యులు కావడం విశేషం! ఈ ఉత్తర రచనలోనే దర్శనమిచ్చిన 'రచన' మొట్టమొదటి కార్టూను సృష్టి కర్తలు బాపురమణగారలు కావడం, వారిద్దరూ కూడా 'జ్యోతి' సంపాదక మండలి సభ్యులు కావడం మరో విశేషం!

ఈ పరిచయాలూ, సమీక్షలూ అన్నీ కూడా ఐచ్ఛికంగా వచ్చినవే కావడం మరీ విశేషం!

ఒక మంచి పత్రిక కోసం కొందరైనా సాహితీ ప్రియులు ఎదురు చూస్తున్నారన్న నిజం అలా బహిర్గతమైంది.

ఇలా ఒక పత్రికలోని మంచి లక్షణాలను విశాలహృదయంతో గుర్తించి మెచ్చుకుని తమ పత్రికలో పరిచయం చేయడం, సమీక్షించడం అన్నది ఆ నాటి పత్రికా సంపాదకుల ఉత్తమాభిరుచికీ, సంస్కారానికీ నిదర్శనం!

**కొసరు కిచకిచలు :**

'జ్యోతి' ప్రతీ సంచికలోనూ ఓ రెండో, ఫ్ఫదో అడ్వర్‌టైజ్‌మెంట్లుండేవి. అప్పుడా రోజుల్లో *'వీళ్ళిలా పేజీలు వేస్ట్ చేసే బదులు ఇంకో మంచి కథో, కాకరకాయో వేయొచ్చుగదా'* అనుకునేవాడ్ని – నిజం చెప్పొద్దూ! అవెందుకన్నది 'జ్యోతి' రజతోత్సవ సంచిక తయారు చేస్తున్నప్పుడు కొంతా, 'రచన' ప్రచురించడం మొదలెట్టాక పూర్తిగానూ అర్థమై జ్ఞానోదయమైంది.

ఇదెందుకు చెప్పాల్సి వచ్చిందంటే తన అజ్ఞానాన్ని నలుగురికీ చెప్పుకున్నవాడు జ్ఞానితో సమానమని ఎప్పుడో ఓ మహానుభావుడు చెప్పినట్లు విన్నవాళ్ళు చెప్పగా విని తెలుసుకున్నాను గాబట్టి!

**ముక్తాయింపు :**

2009 అక్టోబరు నెలలో ఓ రోజు ఉదయాన్నే ముళ్లపూడి వెంకటరమణగారు ఫోన్ చేసి 'కోతికొమ్మచ్చి'లో 'జ్యోతి' గురించి *రాయాలి... ఆ రోజులు మా జీవితాల్లో గొప్పవిగదా... మీరే 'జ్యోతి' గురించి బాగా సాధికారంగా రాయగలరని ఫలానా* ఫలానా వాళ్లు కూడా చెప్పారు. రెండు సంచికలు కేటాయించారు *... మీరు అందుకు సరిపడా మీ అనుభూతుల్ని రాసి పంపండి* అని గాఠిగా చెప్పేరు. ఆ మర్నాడే బాపుగారు ఆ రోజులు మా *లైఫ్‌లో గోల్డెన్ పిరియడ్ కదా – నాలుగు మాటలు... పోనీ ఓ పాఠకుడిగా రాసి పంపండి* అని ఆదేశించేరు. వాళ్ల తరఫున అంత పెద్ద బాధ్యత తీసుకోవడం తలకు మించిన భారం అని తప్పించుకునే ప్రయత్నం చేసేనుగానీ *'శాల్ రాయాలంతే'* అనలేదుగానీ ఆ తరహాలోనే ఆదేశించేరు ఇద్దరూ! ఆ మహానుభావుల

మాట కాదనగలిగే శక్తి లేదు గాబట్టి తలవంచక తప్పలేదు.

వారి కోరిక మేరకు మొదటి నాలుగేళ్ల 'జ్యోతి' బైండ్స్ కొరియర్‌లో పంపగా వివిధ సంచికల్లో తమకు కావాల్సిన పేజీల వివరాలను రెండు పేజీల నిండుగా రాసి (9–11– 2009) పంపేరు బాపుగారు. 'జ్యోతి వివిధ ఫీచర్స్ గురించి నాలుగు మాటలు రాసి పంపితే చాలా చాలా సంతోషిస్తాను' అని రాస్తూ తనదైన పద్ధతిలో రేఖా సూచకంగా కూడా చెప్పేరు. ఇక దానికి తిరుగేముంది!?

అప్పటికే వారి ఆదేశం మేరకు నేను తయారు చేసుకున్నవీ, వారు కోరినవీ దాదాపు తొంభై శాతానికి పైగా సరిపోవడంతో కొంచెం ధైర్యం వచ్చింది. ఈ లోపల మా కుటుంబంలో జరిగిన అవాంఛనీయ సంఘటన వల్ల వెంటనే స్పందించలేకపోయేను.

బాపుగారు మరో రెండుసార్లు గుర్తుచేసేరు – ప్రచురణకు సమయం మించిపోతోందనీ, విజయవాడ బుక్ ఫెయిర్‌లో రిలీజ్ కాబోతున్న 'కోతికొమ్మచ్చి' రెండో భాగంలో ఇదంతా రావాలనీ హెచ్చరించేరు.

చివరికి కాలచక్రంలో ఆలోచనల్ని 1963 నాటికి నడిపి ఆ రోజుల్లో ఓ పాఠకుడిగా ఎలా రియాక్ట్ అయిందీ గుర్తుచేసుకుని టైపులో ఓ ఏడు పేజీలు అక్షరీకరించేను. దానితో పాటుగా వారికి కావాల్సిన 'జ్యోతి' సంచికల పేజీలను స్కాన్‌చేసి పంపేను.

ఆ 'పిల్లకోతి కిచకిచలు' చదివిన రమణగారు ఇలాంటిదే మీ నుంచి కోరుకున్నది అనడంతో గుండెల మీది భారం తొలగింది.

దాన్ని రెండు సంచికలకు సరిపడా వారి తరహాలో రూపకల్పనచేశారనీ విన్నాను. కారణాలు అప్రస్తుతంగానీ ఆ రచన బయటకు రాలేదు. 'కోతికొమ్మచ్చి' రెండో భాగంలోనూ రాలేదు.

రమణగారు 'కోతికొమ్మచ్చి'లో 'జ్యోతి' గురించి ఓ పది వాక్యాలు మాత్రం రాసి ఊరుకున్నారు. ఆ తర్వాత మరికొంత కాలానికి మళ్లీ 'జ్యోతి' ప్రస్తావన లేకుండానే 'కోకో' మూడో భాగానికి 'శుభం' కార్డు వేసేసేరు రమణగారు.

అప్పుడింక ఎంతో వివరంగా ఆనాటి వారి గోల్డెన్ పిరియడ్‌ని సవివరంగా ఆవిష్కరించాలనుకున్న వారి అభిలాష నెరవేరలేదని తేలిపోయింది.

2011 డిసెంబర్‌లో ఓ రోజున పోనీ వారి కోరిక మేరకు రాసిన దాన్ని 'రచన'లో వేస్తే బావుంటుందిగదా అన్న ఆలోచన రాగానే వారిద్దరినీ సంప్రదించి అనుమతి కోరేను.

మీరు రాసిందే గదా అది అని రమణగారు అంటే అయినా మీ ఆదేశం మేరకు రాసింది కాబట్టి అది మీ ప్రాపర్టీనే అవుతుంది గదా – అందుకని అన్నాను.

బాపుగారయితే మీరేసెయ్యండీ అన్నారు.

ఆ ఇద్దరూ అనుమతించడంతో 'రచన'లో 'పిల్లకోతి కిచకిచలు' ప్రారంభించేను.

మొదటగా రెండు సంచికల్లో వేదామనుకొని అలా పేజీలు తయారు చేసిన తర్వాత – అంతా మన రాతల గోల ఎందుకు – ఫలానా ఫలానావి బాగున్నాయని చెప్పినవన్నీ మళ్లీ వేస్తే బాగుంటుందనిపించి కాన్సెప్ట్ మార్చేను. నే రాసిందాన్లోంచి నెలకో అరడజను వాక్యాలూ + మిగతావి 'జ్యోతి' నుంచి రిప్రొడక్షన్స్ వేయాలనే నిర్ణయాని కొచ్చేను.

అలా 2012, ఫిబ్రవరి 'రచన'లో ఈ శీర్షిక మొదలయింది.

ఆ సంచిక చూసిన రమణగారు బాగా వేస్తున్నారు... మళ్లీ జ్యోతిని చూస్తున్నట్లుంది అని అన్నారని శ్రీ శంకరనారాయణ గారు చెప్పేరు. చాలా సంతోషమనిపించింది.

ఆరు నెలల్లో సరిపెడదామనుకున్నది రమణగారు అకస్మాత్తుగా మన మధ్య నుంచి వెళిపోవడంతో ఏడాది పొడుగునా ఆయన్ని గుర్తుచేసుకుంటున్నట్లూ ఉంటుంది – అందరికీ గుర్తుచేస్తూన్నట్లూ ఉంటుందని ఇప్పటిదాకా సాగదీస్తూ వచ్చేను.

అయినా పునఃప్రచురించాల్సినవి మరెన్నో ఎన్నెన్నో మిగిలిపోయేయి. దేనికైనా ఏదో ఒక చోట 'చుక్క' పెట్టాల్సిందేగదామరి!

'జ్యోతి' గురించి నా అనుభూతులను అక్షరీకరించమని కోరిన శ్రీ ముళ్లపూడి వెంకటరమణగారి దివ్యస్మృతికి ఈ 'పిల్లకోతి కిచకిచలు'



అంకితం చేస్తూ.....

# ఉత్తర రచన

*('రచన' ప్రారంభ సంచిక నుంచి)*

## మొదటి రెండుత్తరాలు

ముప్ఫయ్యేళ్ళ క్రింద బాపు, ముళ్ళపూడి, ఆరుద్ర, వి.ఎ.కె.,నండూరి రామమోహనరావుల సారధ్యంలో వెలువడిన 'జ్యోతి' మాస పత్రిక తొలిసంచికలు మీరు చూసారా? అవి మీకు గుర్తున్నాయా? ఆ సంచికలు నా వద్ద చాలా వున్నాయి. అచ్చు అలాంటి మాస పత్రిక కావాలి మాకు.

**డా.. యల్. విజయమోహన్ రెడ్డి, అనంతపూర్.**

మీరు తలపెట్టిన పని - 'రచన'. పత్రిక ప్రచురణ - చాలా క్లిష్టమైనది. ఈ రోజులలో మరీని. కాని, అటువంటి మంచి అభిరుచులను ప్రతిబింబించే పత్రికలు రావడం చాలా అవసరం. కష్టమైన పనులను సాధించడంలో, సాధించడానికి ప్రయత్నించడంలోనే జీవన సాఫల్యం,ఆత్మ సంతృప్తి వున్నాయి. మీ సంకల్పం విజయవంతం కావాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను.

**నండూరి రామమోహనరావు, విజయవాడ.**

## నూరవ ఉత్తరం

నేను నాలాంటి చాలా మంది ఇక్కడ ఉంటూ ఉండాలని లేక ఏది చెయ్యాలో తెలుసు కోనేలోగా ఏళ్ళు జరిగి పోతుంటే ఈ సమస్యకి అతి సూక్ష్మ పరిష్కారం లాగా పగలంతా బ్రాంక్సు (New York లో), రాత్రి కలల్లో బొబ్బిలిలో (విజయనగరం దగ్గర) గడుపుతూ ఉంటాం. విశాఖ వీధుల్లో నడుస్తూ ఉంటాం. అందుకు భిన్నంగా మీ పత్రిక చేతిలో ఉంటే అది చదువుతూ మెలకువగా ఉండగలను. మెలకువగా ఉన్నా మా ఊర్లో ఉండగలను. మహారాణీ పేట జంక్షనులో నిలబడి కబుర్లాడు కొంటున్న అనుభూతిని పొందగలను. ఈ 'కదలిక' ఎంత త్వరగా స్వరూపం పొంది ఇక్కడి మా అందరి ఎదలనూ తొలకరిజల్లుతో నింపగలదాని ఎదురు చూస్తూ -

**డా.. శ్రీనివాస కె. రావ్, న్యూయార్క్ (U.S.A.)**




*('రచన' ప్రారంభ సంచికలోని మొట్టమొదటి (పేజీ – 5) కార్టూను)*

# రామకాండం

**... కవన శర్మ ...**

**రా**మాయణంలో వాల్మీకి 'చెప్పిన' నదులు, ప్రాంతాలు, అడవులు, జాతులు ఇప్పటికీ మనం గుర్తించగలిగిన స్థితిలో ఉన్నాం. అందులో కొన్ని ఖగోళ విశేషాలు కూడా ఉన్నాయి. అందుచేత రామాయణంలో నా పూర్వీకుల పురాతన చరిత్ర ఉందని నమ్మి అందులో ఉన్న మూల కథని, వాల్మీకి శిష్యుడైన భరద్వాజుడు 'చెప్పి' ఉంటారని నేను నమ్మిన ఉత్తరకాండలోని కథాభాగాలని జాగ్రత్తగా పరిశీలించి ఎవరికీ అభ్యంతరం ఉండటానికి అవకాశంలేని భాగాలని గుర్తించి ఈ 'చరిత్ర'లో పొందుపరిచాను. కొన్ని ఉచితమైన ఊహలని చేయాల్సి వచ్చిన చోట చేసాను. ఈ విధమైన ఊహలు సైన్సులో ఉంటాయి. అటువంటి ఊహలని తర్కం ఒక ప్రమాణంగా స్వీకరిస్తుంది కూడాను!

కాండం అంటే బాణం అని కూడా అర్థం ఉంది. అందుకని ఈ చరిత్రకి 'రామకాండం' అని పేరు పెట్టాను.

– కవన శర్మ

*(విశ్రాంత ఆచార్యులు, భారతీయ విజ్ఞాన సంస్థ, బెంగుళూరు)*

## మొదటి కాండం – వాల్మీకి ఆశ్రమం

**అ**యోధ్య నుంచి రాముడు సీతతోను, లక్ష్మణుడితోను బయల్దేరి కొందరు పౌరులు వెంటరాగా ఊరేగింపుగా సాయంత్రానికి అయోధ్యానగరానికి కొద్ది దూరం[1]లో ఉన్న తామసా నదిని, సూతుడు తోలిన రథంలో చేరి, ఆ రాత్రి విశ్రమించాడు. అయోధ్యా నగర పాలన ఇక్కడితో ముగుస్తుంది. తామసా నది నుంచి సరయూ నది వరకు ఉత్తర కోసల రాజ్యం. కోసల రాజైన మనువు, రాముడి ముత్తాతైన రఘుకి తాతైన ఇక్ష్వాకుడి[2]కి ఈ రాజ్యాన్నిచ్చాడు. కోసల రాజ తనయ కౌసల్యని రాముడు తండ్రి దశరథుడు వివాహమాడి పట్టమహిషిగా చేసుకోవటంతో కోసల రాజ్యపు ఉత్తర భాగంలో ఇక్ష్వాకుల పరిపాలన స్థిరపడింది. అక్కడి ప్రజల ఆకాంక్ష కౌసల్యాపుత్రుడు తమ రాజవాలనేది. కైక చివరి ఘడియలో అంతా తారుమారుచేసింది. రాముడు వనవాసానికి పయనం అయ్యాడు. అతడితో సీత, లక్ష్మణుడు, వారితో మంత్రి సుమంత్రుడు, కొందరు అయోధ్యా వాసులు తామసా నది వరకు అనుసరించివచ్చారు.

పౌరులు నిద్రలేవకముందే రాముడు, సీత, లక్ష్మణుడు, సుమంత్రుడు నది దాటి దక్షిణానికి ప్రయాణించే ముందు కొంత దూరం ఉత్తర దిశలో ప్రయాణించి వేగంగా వెనక్కితిరిగి మరో దారిలో తామసానదిని దాటారు. వెంట వచ్చిన పౌరులు వీరే

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

1. ఊరేగింపుగా వెళ్ళిన జనం ఒక రోజులో 15 కి.మీ. వెళ్ళి ఉంటారు.

2. 'మన ప్రాచీన సాహిత్యం – చరిత్ర' కవనశర్మ, సత్యశారద రచన.

Owned, Edited, Printed and Published by Y.V.S.R.S. Sai :: Phones : 2707 1500 (0) 2707 7599 (R)
Corporate Office Address : "YADLAPATI's HOME"; 1-9-286/2/P, Vidyanagar, Hyderabad - 500 044.
Printed at Charita Impressions, 1-9-1126/B, Azamabad, Hyderabad - 500 020.





పూర్తిగా బాపుగారి దస్తూరీలో – రచయిత, వసుంధర, జంపాల చౌదరి గారల ముందుమాటలతో – 1/4 డెమీ సైజులో 42 పేజీలతో అతితక్కువ ధరకు లభ్యం!
'ఒకే ఒక్క మిథునం' పుస్తకం కావలసినవారు కనీసపక్షం 10 కాపీలు కొనాలి – ఒకటి మీకూ, మిగిలిన తొమ్మిదీ మీ స్నేహితులకూ, బంధువులకూ బహూకరించడానికి!
10 కాపీలూ ₹ 300/–లకే లభ్యం! ఎమ్.ఓ/మల్టీసిటీ చెక్/డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా ₹ 300/– పంపితే, ఖర్చులు భరించి రిజిస్టర్డు పోస్టులో పంపబడగలవు. **V.P.P. పద్ధతి లేదు!**
Cheque/DD to be drawn in favour of "VAHINI BOOK TRUST" payable at "Hyderabad" and sent to : Vahini Book Trust, 1-9-286/2/P. Vidyanagar, Hyderabad - 500 044

# ADVANCE BOOKING OPENED

**భారతీయ చలనచిత్ర చరిత్రలో తొలిసారిగా ఒక చిత్ర నిర్మాణం గురించి రచయిత, దర్శకుడు చేసిన 'హోమ్‌వర్క్' విశ్వరూపాన్నీ, నిర్మాణ కార్యక్రమాన్నీ సమగ్రంగా ప్రతిబింబించిన విశిష్ట గ్రంథరాజం!!**




సైజు : 1/4 డెమీ
పేజీలు : 472
(48 పేజీలలో ఆర్ట్ పేపర్ మీద వర్ణచిత్రాలు)

వెల :
₹ 800/- :: $100
మాత్రమే!

## మచ్చుకి కొన్ని ప్రత్యేకతలూ - లాభాలూ!

❖ రచయిత ముందు రాసిన స్క్రిప్ట్ సినిమా చిత్రీకరణ పూర్తయే సరికి మార్పులు చేర్పులు చేసుకోవడం సహజం. అసలు సిసలు స్క్రిప్ట్ చదివి ఆనందించే అవకాశం!

❖ భారత చలనచిత్ర రంగంలో సత్యజిత్ రే తర్వాత సినిమా చిత్రీకరణ కోసం సమగ్ర వివరాలతో సచిత్రంగా 'స్టోరీబోర్డ్'ను స్వహస్తాలతో తయారుచేసుకోవడం ఒకే ఒక్క బాపుగారికే స్వంతం! దాదాపు 300 పేజీల 'స్టోరీబోర్డ్' సొంతం చేసుకునే అదృష్టం!

❖ స్పెషల్ ఎఫెక్ట్స్, గ్రాఫిక్స్ లాంటి మాటలను వినడమే! ఇప్పుడు వాటిని రూపొందించడానికి దర్శకుని కృషి గురించి తెలియజెప్పే వివరాలు తెలుసుకునే సౌలభ్యం!

❖ హనుమంతుడు ఆకాశంలో ఎగరడాన్ని ఎలా చిత్రీకరిస్తారు? కుశ లవులు చెట్టు ఊడలు పట్టుకుని అడవిలో ఎలా ఊగుతారు? సీతారాముల అయోధ్యా నగర ప్రవేశాన్ని ఎలా చిత్రీకరిస్తారు? - ఇలాంటి ఎన్నో సందేహాలకి 'అస్త్రోపదేశం - స్టోరీబోర్డ్', వర్ణచిత్రాలు సమాధానాలు చెప్తాయి!

❖ రచయిత తొలిగా రాసిన పాటలు సినిమాలో చాలా సందర్భాల్లో పూర్తిగా ఉండవు. 'పూర్తి' పాటల సాహిత్యం చదువుకునే భాగ్యం!

❖ కొన్ని సన్నివేశాలు చిత్రీకరణ జరుపుకున్నా అవి నిడివిలాంటి అనేకానేక కారణాలవల్ల విడుదలయిన చిత్రంలో కనబడవు. అవన్నీ దర్శించే గొప్ప అవకాశం!

❖ సినిమా సెట్స్ కోసం, గ్రాఫిక్స్ కోసం చిత్రకారుడు శ్రీ సురేష్ రూపొందించిన చిత్రాలు, శిల్పరూపాలు మరో ఆకర్షణ!

❖ యుద్ధ సన్నివేశాల చిత్రీకరణకు దర్శకుని ఊహాకల్పన : యానిమేషన్, గ్రాఫిక్స్ వారికి ఇచ్చిన సూచనలు, సలహాలు, సవరణలు ఏమిటన్నది తెలుసుకోగలగడం!

❖ షూటింగ్ సన్నివేశాల రంగుల చిత్రాలు ఎన్నో! చిత్రంలో కనిపించని నటీనటుల హావభావాల అపురూప వర్ణచిత్రాలు!

❖ శ్రీరామ పాత్రధారి బాలకృష్ణగారి విభిన్న నవరస హావభావాల వర్ణచిత్రాలు మరీ ప్రత్యేకం!

❖ అపురూప దృశ్యకావ్యం 'శ్రీరామరాజ్యం' చిత్ర నిర్మాణ రథసారథి శ్రీ యలమంచిలి సాయిబాబుగారి నిర్మాణతకు దర్పణం!

❖ బాపు రమణల సినీ విశ్వరూపానికి ప్రతిబింబం!

చిత్ర రచయిత శ్రీ ముళ్లపూడి వెంకటరమణగారి ప్రథమ వర్ధంతి, 'శ్రీరామరాజ్యం' శతదినోత్సవం ఫిబ్రవరి 24, 2012న కావడం కాకతాళీయం! అదే రోజున 'శ్రీరామరాజ్యం :: స్క్రిప్టు - స్టోరీబోర్డ్' గ్రంథం విడుదలయింది.

*ప్రతి అభిమాని స్వంతం చేసుకోవాల్సిన అపురూప గ్రంథం ఇది!*
*ఈ గ్రంథం స్వంతంచేసుకోదలచుకున్నవారు*
*అడ్వాన్స్ బుకింగ్ చేసుకోవాల్సిందే! తప్పదు!*

**ముఖ్యగమనిక :**

తొలి విడత ప్రింటయిన కాపీలు అయిపోయినవి.
మలి విడత ప్రింట్ అవుతున్న కాపీలు
కావల్సిన వారి కోసమే ఈ ప్రకటన!

*ఇది వాహిని బుక్ ట్రస్ట్ వారి 101వ ప్రచురణ!*

కాపీ ఒక్కంటికీ రు.800/- చొప్పున ఎమ్.ఓ/మల్టిసిటీ చెక్/డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా పంపితే, ఖర్చులు భరించి, రిజిస్టరు పోస్టులో పంపడం జరుగుతుంది.
V.P.P. పద్ధతి లేదు.
Cheque / DD to be drawn in favour of 'VAHINI BOOK TRUST' payable at 'HYDERABAD'

వాహిని బుక్‌ట్రస్ట్

Ph : 040 - 2707 1500
e mail : rachanavahini@gmail.com
*Mailing Address:*
***VAHINI BOOK TRUST***
***1-9-286/2/P, Vidyanagar***
***Hyderabad - 500 044***